# కర్నూలు | నంద్యాల వార్త

27 మార్చి , 2025 గురువారం పేజీలు 4


## జిల్లాను పెట్టుబడికి అనుకూలమైన జిల్లాగా తీర్చిదిద్దుతాం : జిల్లా కలెక్టరు

**నంద్యాల, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లాలో 15శాతం ప్లస్ గ్రోత్ రేట్ సాధించే దిశగా జిల్లా ప్రగతి ప్రణాళికలను రూపొందించడంతో పాటు స్థూల ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి రాష్ట్రముఖ్యమంత్రికి నివేదించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండవరోజు నంద్యాల జిల్లా 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా ప్రగతి ప్రణాళికలు 15శాతం ప్లస్ గ్రోత్ సాధించే విధంగా తయారు చేశామని ముఖ్యమంత్రికి కలెక్టరు వివరించారు. జిల్లా వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు పర్యాటకం వల్ల 43శాతం, సర్వీసు విభాగం ద్వారా 39శాతం, పరిశ్రమల వల్ల 18శాతం మొత్తంగా వంద శాతం జివిఆర్ జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్నాయన్నారు. జిల్లాను 4,555కోట్ల జివిఏకు (గ్రాస్ వాల్యూ అడెడ్)ను 15.45శాతంతో పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి జిల్లాలో 65శాతం బీడుభూములు ఉన్నాయని, వాటిలో సుమారు 40వేల ఎకరాల్లో భూసాంద్రతను బట్టి సోయా, బజ్రా, బ్లాక్‌గ్రాం తదితర వాటిని పెంచడానికి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్ర సహకారంతో పాటు స్పెషల్ సిఎస్ఆర్, వ్యవసాయయూనివర్శిటీ సహకారం తీసుకుంటామని ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో దేశీరకాల ఉత్పత్తులను పెంచడానికి పెద్దఎత్తున చర్యలు తీసుకోవడంతో పాటు ప్రకృతి వ్యవసాయంపై ప్రజలు మక్కువ చూపేలా ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ ఇచ్చినప్పటి నుంచి నేటివరకు 40డ్రోన్స్ వినియోగంలోనికి తెచ్చామన్నారు. 48వేల హెక్టార్లలో



ఉద్యానపంటలు సాగవుతున్నాయని, భవిష్యత్తులోమరో 10వేల ఎకరాలు అభివృద్ధి చేసే అవకాశముందన్నారు. పండ్లతోటల పెంపకంలో భాగంగా ఎకరాకు 26వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని, బంచ్ ప్రొడక్షన్ చేయడం ద్వారా ఎకరాకు 40వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశముందన్నారు. జిల్లాలో ఉత్పత్తి అయ్యే వాటికి వాల్యూ బ్రాడింగ్ చేర్చడం ద్వారా మొత్తంగా..

2లో

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- ఎమ్మెల్యే కోట్ల**

**బేతంచెర్ల, మార్చి26, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి ప్రజలచే మన్ననలను పొందాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నందు ఎంపిడివో ఫజల్ రహిమాన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి రైతులు, ప్రజలు వారి వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకునిరావడం జరిగింది. అలాగే ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు, మండల కార్యదర్శి రాంమోహన్‌లతో కూడిన బృందం గూటుపల్లె చెరువును రిజర్వాయర్‌గా మార్చాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యే సిఫార్సు చేస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని భరోసానిచ్చారు. అలాగే అన్ని వర్గాలకు ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంటామని త్వరలోనే ప్రభుత్వం శ్రీకారం చూడుతున్న పథకాలు అందరి అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. ప్రతిఒక్కరు ప్రభుత్వం చేసే అభివృద్ధిని సద్వినియోగం చేసుకుని వ్యక్తిగత అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో నరసింహులు, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, సీఐ వెంకటేశ్వరరావు, కమిషనర్ హరిప్రసాద్, ఇతర అధికారులు, నాయకులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు, టీడీపీ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జీవితాలు..ఆల్ అవుట్..!

- మొదలైన ఐపీఎల్ మ్యాచ్‌ల సందడి...
- అభిమానుల ఆసక్తిపై బుకీల వల...
- బెట్టింగ్‌లోకి దింపి గుల్ల చేస్తున్న వైనం
- పోలీసుశాఖ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి





**ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)-2025 18వ సీజనన్‌మొదలయ్యింది. ఉత్కంఠగా సాగే ఈ క్రికెట్ మ్యాచ్‌లను అభిమానులు ఎంతో ఆసక్తిగా చూస్తారు. అభిమానుల ఉత్సాహాన్ని సొమ్ము చేసుకోవడానికి బుకీలు రంగంలో దిగారు. మీ ఫేవరెట్ టీం గెలుస్తుందా... నిజంగా టీంపై అభిమానం ఉంటే బెట్టింగ్ కట్టుకోవచ్చు గా.... సరదాకు డబ్బులు గెలుచుకోవచ్చంటూ మెల్లిగా బెట్టింగ్‌లోకి దించుతున్నారు. బళ్లారి, ఆదోని, కర్నూలు, బెంగళూరు, హైదరాబాద్ కేంద్రంగా ఆలూరు, పత్తికొండ పట్టణాలేగాకుండా మండలకేంద్రాలకు, గ్రామాలకు బెట్టింగ్ వ్యవహారం విస్తరిస్తోంది. ఇదేం గుట్టుగా కాదు ఆన్‌లైన్ ద్వారా బహిరంగంగానే సాగిస్తున్నారు. బెట్టింగ్ అంతా సెల్‌ఫోననలోనే సాగుతోంది. ఇరువురి ఫోన్‌లోనే కాంటాక్ట్ చేసి బెట్టింగులు కాస్తున్నారు. గెలిచిన వారి నుంచి కమిషన్ పొందేలా ఏర్పాట్లు చేసుకున్నారు. పట్టణాలు, పల్లెల్లోని యువకులను టార్గెట్ చేస్తున్నారు.**

**హాలహర్వి, మార్చి26, ప్రభాతవార్త;**

ఆలూరు నియోజకవర్గంలోని హాల హర్వి, ఆలూరు, హొళగుంద, ఆస్పరి, చిప్పగిరి, దేవనకొండ మండలాల్లో ఎంతోమంది యువకులు బెట్టింగ్‌లో ఓడి అప్పులపాలైన సంఘటనలు గతంలో వెలుగు చూశాయి. కొందరు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి జీవితాలను నాశనం చేసుకున్న విషయం తెలిసిందే..

**- ప్రతి బంతికీ ఓ రేటు..**

టాస్ వేసే సమయం నుంచి బ్యాటింగ్ ఎవరు ఎంచుకుంటారు, బౌలింగ్ ఎవరు చేస్తారు? ఏ క్రికెటర్ ఎన్ని పరుగులు తీస్తారు, ఓవర్‌కు ఎన్ని పరుగులు వస్తాయి, ఎవరు గెలుస్తారు..? ఎన్ని పరుగులతో మ్యాచ్ పూర్తి అవుతుంది, ఇలా ప్రతి దానికీ ఒక పందెం ఉంటుంది.

**- ప్రత్యేక యాప్‌ల ద్వారా....**

ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్‌లో క్రికెట్ బెట్టింగ్‌లు ఆడేవారు కొన్ని యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని మ్యాచ్‌లను ప్రత్యక్షంగా పరిశీలిస్తారు. పందెలు కాయడం మ్యాచ్ చూసేందుకు ఒకటి బెట్టింగ్ కాసేందుకు మరో మొబైల్ వినియోగించి ఆన్‌లైన్‌లో క్రికెట్ బుకీలు సంప్రదింపులు జరుపుతూ కమీషన్ పొందుతారు.

**- ఇక స్థానికంగానూ..**

ఆదోని, ఆలూరు, గుంతకల్, బళ్లారి పెద్దపెద్ద పట్టణాల్లో కాకుండా మండల కేంద్రాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ యువత పోగై తమకు అనువైన ప్రదేశాలను ఎంచుకుని అక్కడికి చేరుకుని నేరుగా బెట్టింగ్‌లోకి దిగుతున్నారు. గతంలో ఎవరు బెట్టింగులకు పాల్పడ్డారో పోలీసులు గుర్తించి కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ కూడా ఇచ్చారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. పోలీసులు స్పందించి క్రికెట్ బెట్టింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించి బెట్టింగ్‌లను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**బెట్టింగ్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు- చంద్ర, హాలహర్వి ఎస్ఐ**

క్రికెట్ బెట్టింగ్‌ల ఊబిలో యువతను దించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక యాప్‌ల ద్వారా నేరుగా బెట్టింగ్‌లు ఆడించి కమీషన్లు పొందే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. మండలంలోని క్రికెట్ బెట్టింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించాం. ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లు ఆడితే సమాచారం అందించాలి. యువత కూడా క్రికెట్ మోజులో పెడదారి పట్టకుండా జాగ్రత్త పడాలి. క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడకుండా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల నిఘా ఉంచాలి.



## రాయితీపై వ్యవసాయ యంత్రాలు పంపిణి

**-వ్యవసాయ యాంత్రీకరణతో లబ్ధి**



**వెలుగోడు, మార్చి26, ప్రభాతవార్తః**

వెలుగోడు మండలం స్థానిక రైతు సేవా కేంద్రం నందు శ్రీశైలం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి రైతులకు ప్రభుత్వ రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు పంపిణి చేశారని ఏవో పవన్‌కుమార్ తెలిపారు. ఏవో మాట్లాడుతూ వ్యవసాయశాఖలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని రోటవేటరు, 9 కొయ్యల టిల్లర్, 10 తైవాన్ హోండా స్ప్రేయర్లు రైతులకు పంపిణి చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి సంబంధిత రైతు సేవా కేంద్రం నందు పట్టాదారు పుస్తకం, అధార్‌తో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. 2023 సెప్టెంబర్ ఆత్మహత్యచేసుకున్న దూపం నాగేశ్వర్‌రావు అనే రైతు భార్య దూపం పద్మావతమ్మకు రూ.7 లక్షలు పరిహారం పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ అఫీసర్, జిల్లా అటవీ అధికారి నాగమునేశ్వరి, ఆత్మకూరు ఏడి ఆంజనేయ, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీడిఓ మదు సూధన్‌రెడ్డి, ఏవో పవన్‌కుమార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది,మండల నాయకులు శేషిరెడ్డి, రామలింగేశ్వర్‌రెడ్డి, రఘుస్వామిరెడ్డి, అంబల రామకృష్ణారెడ్డి, మాధవరం సుధాకర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పనితీరు మెరుగు పరుచుకోండి..

**: ప్రజా సమస్యల పరిష్కారం మన బాధ్యత**

**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**నందికొట్కూరుటౌన్, మార్చి 26, ప్రభాతవార్త :**

ప్రజల సమస్యల పరిష్కారంలో వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో పనిచేసే ప్రభుత్వ అధికారులు పనితీరు మెరుగు పరుచుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారం మన బాధ్యత అని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య అధికారులనుద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పట్టించుకోక పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. దీంతో కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబునాయుడు సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారన్నారు. ఈ పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చే సమస్యలు, వాటి పరిష్కారంపై సీఎం కార్యాలయం నుంచి పర్యవేక్షణ ఉంటుందన్నారు. అ స్థాయిలో సమస్యలపై పర్యవేక్షణ జరుగుతున్న నేపథ్యంలో కింది స్థాయిలో పని చేసే అధికారులు కూడా బాధ్యతాయుతంగా పని చేసి ప్రజల సమస్యల పరిష్కారం వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వేదికలో వచ్చే సమస్యలపై అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్నామనే విషయం మరువరాదన్నారు. వేసవి కాలంలో గ్రామాల్లో పట్టణాల్లో ప్రతి ఒక్కరినీ ఇబ్బంది పెట్టే సమస్య తాగునీటి సమస్య అని, వేసవికాలం రాకముందు నుంచి కూడా తాను వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను హెచ్చరిస్తూనే వస్తున్నానని గుర్తు చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు వేసవిలో ఎండవేడిమికి గురై వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, కూలీలకు అందుబాటులో నిబంధనల మేరకు మంచినీరు, నీడపాటు, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. వర్షం నీటిని ఒడిసి పట్టేందుకు సీఎం చంద్రబాబునాయుడు అదేశాల మేరకు ఉపాధి హామీ పథకం కింద చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు చేపట్టాలన్నారు. వేసవిలో వ్యవసాయ పనులు తక్కువగా ఉండడంతో వ్యవసాయ కూలీలకు పనులు దొరకవని, వీరికోసం ఉపాధి పని దినాలు పెంచి వారికి ఉపాధి చూపాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన 57 వినతిపత్రాలను ఎమ్మెల్యే జయసూర్య స్వీకరించారు. మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి సైతం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామానికి సంబంధించిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ, తహశీల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ బేబి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అపద్దాలు చెప్పడంలో వైసిపి నాయకులు.. గిన్నిస్ బుక్ రికార్డు సాధించారు..!

**: కార్యకర్తల సంక్షేమ అభివృద్ధికి ప్రత్యేక కృషి : శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**

**ఆత్మకూరు,మార్చి26,ప్రభాతవార్త:** అపద్దాలు చెప్పడంలో వైసిపి నాయకులు గిన్నిస్ బుక్ రికార్డు సాధించారని, వైసిపి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. బుదవారం పట్టణంలోని టిడిపి కార్యాలయ ఆవరణంలో శ్రీశైలం నియోజకవర్గ టిడిపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అఘాదంలో ఉన్న రాష్ట్రాన్ని అధికారంలోకి వచ్చిన 8నెలలోనే సిఎం చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి సూపర్ సిక్స్ హామీని నెరవేర్చుతామన్నారు. ఎన్డీయే కూటమి పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. సిఎం చంద్రబాబు,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రధాని నరంద్రే మోడి సహకారంతో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. టిడిపి సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే టాప్ 20లో నిలిచాం అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వేణు, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు, మహిళా కార్యకర్తలు, పాల్గొన్నారు.



# వలస వెళ్తే.. ఇల్లు గుల్లా..!



- కందుకూరులో భారీ ఛోరీ..
- 60 తులాల వెండి..2 తులాల బంగారం అపహరణ..
- పొలాల పత్రాలు..విద్యార్థి ట్యాబ్ తస్కరింపు..
- ఆలస్యంగా వెలుగులోకి..పోలీసులను ఆశ్రయించిన బాధితులు..



**కందుకూరు(కోసిగి), మార్చి 26, ప్రభాతవార్త**

ఉన్న ఊరిలో ఉపాధి లేకపోవడంతో ఇంటిల్లిపాది పొట్ట చేతబూని వలస వెళ్లారు..ఇలా వలస వెళ్లిన విషయాన్ని పసికట్టిన కొంతమంది ఛోరులు ఇంటిపై కన్నేసారు..వలస వెళ్లిన వారు రెండు నెలలు కావడంతో ఇక దొంగలకు ఎలాంటి భయంలేకుండా ఇంట్లోకి చొరబడ్డారు.. ఇంట్లో ఉన్న 60 తులాలవెండి, 2 తులాల బంగారు ఆభరణాలతో పాటు ఇంట్లో పాపకు ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌ను, ఇంట్లో దాచిన పొలం పత్రాలను దొంగలించారు..ఇంటి వారు పనిమీద వచ్చి తలుపు తీయగా ఇంట్లో బీరువా తెరిచినట్లు, అందులో ఉన్న వెండి, బంగారు ఆభరణాలు దొంగలించబడినట్లు తెలుసుకున్నారు.దీంతో తాము వలస వెళ్తే ఇల్లు గుల్లా చేసారని బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించిన సంఘటన కోసిగి మండలం కందుకూరు గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది.. బాధితులు కమలమ్మ, ఆనందు దంపతులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కమలమ్మ, ఆనంద్‌లతో పాటు తన తమ్ముడు ఆంధ్రయ్య, కూతురులు కలసి ఉపాధి కోసం గుంటూరుకు వలస వెళ్లారు..కాగా ఇంట్లో 60 తులాలు వెండి, 2తులాల బంగారు అభరనాలు పిల్లలకు బడిలో ఇచ్చిన ట్యాబ్, పొలం పత్రాలను కలిపి భద్రంగా బీరువాలో పెట్టి ఇంటికి తాళం వేసి కుటుంబ సమేతంగా పిల్లలను తీసుకుని వలస వెళ్లడం జరిగింది..కాగా ప్రభుత్వం ఎస్సీలకు సబ్సిడి కింద ఇస్తున్న సోలార్ కోసమని విద్యుత్ శాఖ వారు తమకు ఫోన్ చేయడం జరిగిందని, దీంతో తన తమ్ముడుఆంధ్రయ్యకు ఈ నెల 16వ తేదిన ఫోన్ చేసి ఇంట్లో ఉన్న విద్యుత్ బిల్లును తీసుకుని లైన్‌మెన్‌కు ఇవ్వాలని తెలపడంతో ఆంధ్రయ్య వెళ్లి తలుపు తీసాడు..లోపల చూడగా తాళాలు, బీరువాను పగులగొట్టి దొంగలు దొంగలించుకుని వెళ్లినట్లు తెలుసుకున్నాడు.. దీంతో వెంటనే జరిగిన విషయాన్నితమ్ముడు ఆంధ్రయ్య తెలుపడంతో హుటాహుటిన కందుకూరు గ్రామానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును గమనించి ఇంట్లో దొంగలించబడిన వస్తువుల గురించి బోరున విలపించారు.. ముందుగా 100కు సమాచారం అందించారు.. అలాగే పోలీసులకు దొంగతనంపై పిర్యాదు చేసినట్లు తెలిపారు.. కానీ పోలీసులు మాత్రం పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు.. దొంగతనం జరిగి పది రోజులు అయినప్పటికి పోలీసులు కనీసం విచారణ కూడా చేపట్టలేదని వారు వాపోయారు..అయితే పాత ఎస్ఐ బదిలి కావడంతో తిరిగి కొత్తగా వచ్చిన ఎస్ఐకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు..కానీ ప్రారంభంలో మాత్రం ఒక కానిస్టేబుల్ గ్రామానికి వచ్చి దొంగతనం జరిగిన సంఘటనకు సంబందించిన ఫోటోలు తీసుకుని వెళ్లారని, అప్పటి నుండి మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి విచారణ లేదన్నారు..ఈ దొంగతనంకు సంబందించి గ్రామంలోని కొంతమంది అనుమానితుల పేర్లను కూడా పోలీసులకుతెలపడం జరిగినా కూడా పోలీసుల్లో ఎలాంటి స్పందన లేదన్నారు.. ఇప్పటికైనా తమకు న్యాయం జరిగేలా దొంగలను పట్టుకుని తమ సొమ్మునుతమకు ఇప్పించగలరని బాధితులు కమలమ్మ, ఆనంద్‌లు కోరుతున్నారు.. మరి కొత్తగా వచ్చిన ఎస్ఐ ఈ విషయంపై ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..

## గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చూడాలి

**- అధికారులను ఆదేశించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

**- గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించండి**

**గడివేముల, మార్చి26, ప్రభాతవార్త;**

గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా చూడాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం మండలకేంద్రమైన గడివేములలోని ఎంపీడీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి ఎక్కువగా గ్రామాల్లో మంచినీటి సమస్య ఉందని వినతులను అందించారన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అధికారులు గ్రామంలో నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అధికారులు పర్యటించి ఎక్కువగా నీటి సమస్య ఉన్నచోట ట్యాంకర్ల ద్వారా అందించాలన్నారు. శ్మశాన వాటికకు స్థలం లేని గ్రామాల్లో స్థలాన్ని కేటాయించి ఉపాధి నిధుల కింద కాంపౌండ్ నిర్మిస్తామని తెలిపారు. చాలా గ్రామాల్లో పాఠశాలలకు సగం బాగానే కాంపౌండ్ నిర్మించి వదిలేశారని, దీంతో పాఠశాలలో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయని, త్వరలో వాటిని కూడా కాంపౌండ్ నిర్మిస్తామన్నారు. ఏప్రిల్ నెలలో వచ్చే ఉపాధి నిధులతో పంట పొలాలకు వెళ్లడానికి రస్తా సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. మండలంలోని ఐదు పొదుపు లక్ష్మి గ్రూపులకు రూ.38 లక్షల చెక్కును పొదుపు మహిళలకు ఎమ్మెల్యే అందించారు. రూ.2 కోట్ల నిధులతో మంజూరైన బైపాస్ రోడ్డును త్వరగా ప్రారంభించాలని, రైతులకు వచ్చే సీజన్ కల్లా అలగనూరు రిజర్వాయర్ కట్ట పనులను ప్రారంభించి పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మాజీ సర్పంచ్ జమాల్‌బాషా ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. అనంతరం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ అనసూయమ్మ, సర్పంచ్ మాలిక్‌బాషా, సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, సర్పంచ్ రవణమ్మ, టీడీపీ నాయకులు వంగాల మురళీమోహన్‌రెడ్డి, హర్షవర్ధన్, కృష్ణయాదవ్, శ్రీనివాసయాదవ్, సుదర్శన్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, ఎస్ఏ రఫీ, పంట రామచంద్రారెడ్డి, కంది శ్రీనివాసులు, రాచమల్లు శ్రీనివాసులు, ఎంపీడీఓ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం - ఎమ్మెల్యే కోట్ల

**బేతంచెర్ల, మార్చి26, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందులో భాగంగా నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీతోపాటు కూటమి పార్టీల కార్యకర్తలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి భరోసానిచ్చారు. బుధవారం టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య అధ్యక్షతన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు తాము పార్టీ కోసం అహర్నిశలు పనిచేశామని ప్రస్తుతం ప్రభుత్వం నుంచి తమకు తోడ్పాటు లభించడంలేదన్నారు. దీని పై స్పందించిన



ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ జెండా మోసిన ప్రతిఒక్కరికి న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టడంతోపాటు అన్ని వేళల అండగా ఉంటానన్నారు. గడిచిన తొమ్మిది నెలలపాటు ఏదైనా ఇబ్బందులు కలిగి ఉంటే పక్కన పెట్టాలని ఇక మీదట గ్రామాల్లో, పట్టణంలో కార్యకర్తలకు ఈ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతోపాటు వర్గా విభేదాలను పక్కనపెట్టి వచ్చే కార్యకర్తలు, నాయకులందరికి అన్ని రకాలుగా అభివృద్ధి చేసే విధంగా తాను చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బుగ్గన ప్రసన్నలక్ష్మి, భీమేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు అంబాపురం శ్రీనివాసయాదవ్, బుక్కాపురం నాగరాజు, పోలూరు రాఘవరెడ్డి, ఉన్నం చంద్రశేఖర్, ఉన్నం సుధాకర్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి - ఎమ్మెల్యే కోట్ల

**బేతంచెర్ల, మార్చి26, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతిఒక్కరు సమాజ సేవలో భాగస్వాములుగా వ్యవహరిస్తూ తోటి వారి అభివృద్ధికి తోడ్పడాలని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో టీడీపీ నాయకుడు బుగ్గన ప్రభాకర్‌రెడ్డి సొంత నిధులతో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్‌ను ఆయన నాయకులు, డాక్టర్లతో కలిసి ప్రారంభించారు. వైద్యశాలకు వచ్చే రోగులకు, ప్రజలకు శుద్ధ నీరును



అందించేందుకు ప్రభాకర్‌రెడ్డి చేపట్టిన కార్యక్రమం అభినందనీయమని ఆయన అన్నారు. ప్రతిఒక్కరు తమ వంతుగా సమాజ సేవలో పాల్గొనాలని నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు పిలుపునిచ్చారు. ఆయనతోపాటు టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్నలక్ష్మి, వర్ధన్‌రెడ్డి, రాఘవరెడ్డి, శివ, తిరుమలేష్ చౌదరి, ఉన్నం చంద్రశేఖర్, లోకనాథ్, కమిషనర్ హరిప్రసాద్, ఎంపిడివో ఫజల్ రహిమాన్, వైద్యులు, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాను పెట్టుబడికి అనుకూలమైన జిల్లాగా.. తీర్చిదిద్దుతాం : జిల్లా కలెక్టరు

(మొదటి పేజీ తరువాయి ) :

1000కోట్ల జిడిపిని పెంచడానికి మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు తయారుచేశామన్నారు. లైవ్‌స్టాక్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి జిల్లాలో మిల్క్, మీట్ ఎక్కువగా వినియోగిస్తున్నారని, అందులో 5లక్షల మేకలు, పొట్టేళ్లు ఉన్నాయన్నారు. అలాగే 11లక్షల లీటర్ల వరకు పాల ఉత్పత్తి జరుగుతుందని, అదనంగా 6లక్షల లీటర్ల పాల ఉత్పత్తికి చర్యలు తీసుకుంటామన్నారు. రోళ్లపాడు, నల్లమల అటవీ ప్రాంతంలో రిసార్ట్స్ నిర్వహించి అధికశాతం గిరిజనులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఉన్న 5 రిజర్వాయర్లు, 124ఎంఐ ట్యాంకుల్లో చేపలను ఉత్పత్తి చేసి జిల్లాకు వినియోగించిన తర్వాత మిగిలిన ఉత్పత్తులను వివిధనగరాలకు రవాణా చేసే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 500 ఎంఎస్ఎంఇల యూనిట్లకు, పిఎం కుసుమ్‌క్రింద విద్యుత్ ఉపకేంద్రాలకు 190 ఎకరాలు, కంప్రెసెడ్ బయోగ్యాస్ ప్లాంటకు స్థలాలు కేటాయించేందుకు ప్రణాళికలు సిద్ధంచేశామన్నారు. శ్రీశైలం, సంగమేశ్వరం, నంద్యాల జిల్లాలో ఎక్కువశాతం శైవక్షేత్రాలు ఉన్న నేపథ్యంలో వచ్చే భక్తుల కోసం బడ్జెట్‌హోటళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న లైమ్‌స్టోన్ క్వారీల పునరుద్దరణకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. కుందూనదివంతెన, జోలదరాశి ప్రాజెక్టు నిర్మాణానికి భూసేకరణ నష్టపరిహారంతదితర ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టరు వివరించారు.

## స్మార్ట్ మీటర్లు వద్దు ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలి

**ఆత్మకూరు, మార్చి26, ప్రభాతవార్త:** స్మార్ట్ మీటర్లు వద్దు ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని ఈనెల 28న విద్యుత్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి రణదీర్, మండల కార్యదర్శి పి.సుధాకర్‌లు అన్నారు. బుదవారం పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్




బారాలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని ట్రూ డౌన్ పేరుతో మబ్బ పెట్టె ప్రచారం సరికాదని అన్నారు. ఏపి ట్రాన్స్‌కో 2014 నుంచి 2019 సంవత్సరాలకు సంబందించి రూ.1050కోట్లు ఆదాయ ఖర్చులో మిగులు వచ్చిందని ఆ మేరకు ట్రూడౌన్ ద్వారా వినియోగదారులకు భారం తగ్గిస్తున్నట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించకపోగా రూ.15,485 కోట్లను అదనంగా సర్దుబాటు చార్జీ బారాన్ని ప్రజలపై మోపి బలవంతంగా వసూలు చేస్తున్నారన్నారు. బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనాలు కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ స్మార్ట్ మీటర్లను రుద్దుతోందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు, రామ్ నాయక్, సురేంద్ర, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాతకోట గ్రామపంచాయతీకి రూ. 56,100లు పెరిగిన ఆదాయం

**పగిడ్యాల, మార్చి 26,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట గ్రామపంచాయతీకి బుధవారం సర్పపంచ్ పిట్టెల శేషమ్మ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మినారాయణమ్మ బండిమెట్ట, సంతమార్కెట్టుకు వేలంపాటలు నిర్వహించారు. దీంతో గ్రామ పంచాయతీకి రూ. 56,100 ఆదాయం పెరిగింది. 2023-2024 సంవత్సరం బండిమెట్ట



వేలం పాట నిర్వహించగా పల్లె రాముడు రూ. 55,000లకు దక్కించుకున్నారు. అదేవిధ:గా సంతమార్కెట్టుకు నిర్వహించిన వేలంపాటలో చౌదయ్య రూ. 90,000లుకు దక్కించుకున్నారు. 2025-2026 సంవత్సరానికి నిర్వహించిన బండిమెట్ట వేలంపాట నిర్వహించగా పల్లె రాముడు రూ. 1,11000లుకు దక్కించుకున్నారు. సంతమార్కెట్టుకు నిర్వహించిన వేలంపాట పల్లె రాముడు రూ. 90,100లు కు దక్కించుకోగా మొత్తం రూ. 201100లు ఆదాయం వచ్చింది.ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య, పగిడ్యాల పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, గ్రామపెద్దలు అంబటి శివశంకరెడ్డి, గుర్రెడ్డి, చిన్న అంకిరెడ్డి, పెద్ద మునిస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్ డిఈ, ఏఈ లను సస్పెండ్ చేయాలి

**ఆలూరు,మార్చి 26,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్ల అభివృద్ధి కోసం రెండు కోట్లు నిధులు మంజూరు అయ్యాని అందులో భాగంగా రూ.50 లక్షలతో జనవాసాలు ఉన్న చోట వేయాల్సిన సిసి రోడ్లు జనవాసాలు లేని చోట్ల సిసి రోడ్లు వేసి ప్రజా ధనాన్ని ధుర్వినియోగం చేసిన




పంచాయితీరాజ్ డి.ఈ.ఏ.ఈ.లను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం బృందం సీసీ రోడ్లను పరిశీలించారు. అదే విధంగా పంచాయితీ తీర్మానం లేకుండా పనులు ఎక్కడ పడితే అక్కడ ఎలా చేస్తారని వారు విమర్శించారు. సిద్దేశ్వర నగర్ సిపిఎం కాలనీ,ఎల్ఐసి ఆఫీస్ వెనుక ప్రభుత్వ హాస్పటల్ వెనుక ఇంకా అనేక చోట్ల రోడ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హానుమంతు, కె.నారాయణస్వామి, షాకీర్, మైన కృష్ణ, విటల్, వీరేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టిలో సమన్యలు పరిష్కారం చేయకపోతే దీక్షలు

**నందికొట్కూరు, మార్చి 26, ప్రభాతవార్త:** ఎంతో కాలంగా మున్సిపాల్టి పరిదిలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరామార దీక్షలు చేపడుతామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం టి.గోపాలక్రిష్ణ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేసి



సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, ఆర్.ఓ.లకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు పట్టణంలోని పలుకాలనీలలో డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో వర్షం పడితే నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే కుమ్మరిపేటలో నివాసాల మధ్య ఉన్న మరుగుదొడ్డిని తొలగించాలని,జగనన్న కాలనీలో నీటి,విధ్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని కావున ఇప్పటికైన పాలకులు అధికారులు స్పంధించి వెంటనే పరిష్కారించాలని లేని పక్షంలో స్తానికులతో కలిసి ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉస్మాన్‌బాష, మధుబాబు, షాజిదాబి, గోకారి, బాలస్వామి, రామకృష్ణగౌడ్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫాం సాగుతో అధిక లాభాలు

**కొత్తపల్లె, మార్చి 26, ప్రభాతవార్త:** ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఆత్మకూరు డివిజన్ ఉద్యానశాఖ అధికారిని చందన, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ మహాదేవయ్య అన్నారు. బుధవారం కొత్తపల్లి మండల కేంద్రంలో ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన



కల్పించారు. ఎకరాకు 57 మొక్కలు ఉచితంగా ఇస్తామని వాటి సాగుకోసం ఏడాదికి రూ.10,500 చొప్పున నాలుగు సంవత్సరాలు ఆర్థికసాయం అందిస్తామనాన్నరు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పతాంజలి జిల్లా డిప్యూటి మేనేజర్ రమణారెడ్డి, ఏఈఓ నాగశ్రీను, కోఠారి డ్రిప్ కంపెనీ జిల్లా మేనేజర్ రాము పాల్గొన్నారు.

## కంది రైతుల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కోట్ల

**బేతంచెర్ల, మార్చి26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూటుపల్లెకు చెందిన రైతుల వద్ద మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు చేసిన కందులు తిరస్కరించారని తలెత్తిన సమస్యను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అధికారులతో మాట్లాడి అక్కడిక్కడే పరిష్కరించారు. గూటు పల్లెకు చెందిన 10 మంది రైతుల వద్ద దాదాపు 15 రోజుల క్రితం మార్క్‌ఫెడ్ అధికారి అవినాశ్ రెడ్డి ఆధ్వర్యంలో 437 ప్యాకెట్ల కందులను క్వింటాల్‌కు రూ.7550లకు కొనుగోలు చేయడం జరిగింది. అన్ని రకాల నాణ్యత పరిశీలించి కొనుగోలు చేశారని రైతులు తెలిపారు. అయితే ఈనెల 25వ తేది మంగళవారం సాయంకాలం 180 ప్యాకెట్ల కందులు రిజెక్ట్ అయ్యాయని తిరిగి రైతులే వాటిని తీసుకోవాలని నగదు చెల్లించమని కందుల లోడు వెనక్కు పంపడం జరిగింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి రైతులు తీసుకుని రావడంతో వెంటనే రైతులకు నగదు చెల్లించాలని కందులు అధికారులే తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే ఆదేశించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయండి

**- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య**

**కర్నూలు మున్సిపల్, మార్చి 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలులో 04-04-2025న నిర్వహించి జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయిన ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి




రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాధంలు పాల్గొన్నారు. ఈసందర్భంగా గౌరవాధ్యక్షులు పి రామచంద్రయ్య మాట్లాడుతూ ఇప్పటికే వ్యవసాయం సంక్షోభంలో పడిందని వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పులు చేసుకొని అప్పులు కట్టుకొనిస్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి కూటమి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. వ్యవసాయం లాభసాటిగా ఉండాలంటే డాక్టర్ స్వామినాధన్ కమిటీ సిఫారసులను అమలుచేసి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించుటకు చట్టం చేసేవిధంగా, రైతుల పంట రుణాలను పూర్తి మాఫీచేసేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసి ఉంటే ఈపరిస్థితి వచ్చేది కాదన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామిలను నిలబెట్టుకోవాలని తక్షణమే రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం కార్యదర్శి తిమ్మయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, పరమేశ్వర్‌రెడ్డి, రంగన్న, కారన్న కాశి, రంగన్న, చింతల మహేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత

**సిబెళగల్, మార్చి26, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడివో రాణెమ్మ, ఏపీవో రామన్నల ఆధ్వర్యంలో ఉపాధి పనుల పై ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో రాణెమ్మ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి లేబర్ అచీవ్‌మెంట్ 430671 పరిధిలో పూర్తి చేశామన్నారు. 21మినీ గోకులాలు పూర్తి చేశామని, 78 మంది రైతులతో



పండ్ల తోటలు నాటించామని, మండల యవరేజ్ వేజ్ రేట్ రూ.290 కూలీ కల్పించామని, 10963 జాబ్‌కార్డులకు 18505 మంది కూలీలకు పని కల్పించామని, ఎండలు పెరిగాయి కాబట్టి ప్రతి గ్రామంలో ఉదయం 7గంటలకే పనులకు వెళ్లాలని, చక్కగా పనిచేయాలన్నారు. పని దగ్గర ఎవరికైనా నీరసం వస్తే ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీళ్లల్లో కలిపి తాపడానికి అన్ని గ్రామాలకు ఏప్రిల్ నెలకు సంబంధించి 750 ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలియజేశారు.

## పంచాయతీకి పెరిగిన ఆదాయం

**ఆలూరు రూరల్, మార్చి26, ప్రభాతవార్త:** ఆలూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ మార్కెట్లకు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పత్తికొండ డివిజన్ స్థాయి పంచాయతీ అధికారి వీరభద్రప్ప, ఆలూరు సీఐ రవిశంకర్ ఆధ్వర్య నడుమ వేలంపాటలు నిర్వహించారు. దినసరి కూరగాయల మార్కెట్‌ను



వెంకటలక్ష్మి రూ.6.58లక్షలకు దక్కించుకున్నారు. గత ఏడాది ఈ మార్కెట్ రూ.2.63లక్షల పలికిందన్నారు. వారపు సంత మార్కెట్ నాగరాజు రూ.4.40లక్షలకు దక్కించుకున్నారు. గత ఏడాది ఈ మార్కెట్ రూ.2.11లక్షలు పలికింది. బస్టాండ్‌ను వెంకటలక్ష్మి రూ.7.75లక్షలకు దక్కించుకుంది. గత ఏడాది ఈ మార్కెట్ రూ.3.50లక్షలు పలికింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పంచాయతీకి వేలంపాటల ద్వారా ఆదాయం పెరిగిందని పంచాయతీ ఈవో ప్రభాకర్ తెలిపారు. ఇందులో సీఐ రవిశంకర్‌రెడ్డి, హోళగుంద ఎస్ఐ దిలీప్ కుమార్, ఆలూరు హెడ్ కానిస్టేబుల్ జానీవాకర్, సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

## ఫాస్టర్ ప్రవీణ్ మరణం పై విచారణ జరిపించాలి

**- ఐసిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోటమలిగ ఆనంద్**

**ఆలూరు రూరల్, మార్చి26, ప్రభాతవార్త:** ప్రముఖ క్రైస్తవ బోధకుడు ఫాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణం పట్ల ప్రభుత్వం విచారణ జరిపించాలని ఆల్ ఇండియన్ క్రిష్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోటమలిగ ఆనంద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫాస్టర్ ప్రవీణ్ మరణం పై క్రైస్తవులకు ఉన్న అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఈనెల 25న రాజమండ్రి వద్ద ఫాస్టర్ ప్రవీణ్ రోడ్డు పక్కన చనిపోయి పడి ఉండడం పై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఒంటి పై ఉన్న గాయాలను చూస్తే రాడ్స్‌తో కొట్టినట్లు కనపడుతున్నయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవులు ఫాస్టర్లు చేస్తున్న ఆందోళనలతో పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారన్నారు. ఈ ఘటన పై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి నిజనిజాలను వెల్లడించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం

**- మార్కెట్‌యార్డులో రైతులకు మజ్జిగ పంపిణీ చేసిన ఏడీఎం నారాయణ మూర్తి**

**ఆలూరు రూరల్, మార్చి26, ప్రభాతవార్త:** వేసవిలో పశువుల సంతకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని మార్కెటింగ్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణమూర్తి తెలిపారు. బుధవారం ఆలూరు మార్కెట్‌యార్డులో జరుగుతున్న పశువుల మార్కెట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రతి



బుధవారం రైతులు ఉదయం 10గంటల్లోగా పశువుల విక్రయాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి సునీత, సూపర్‌వైజర్ పార్వతి, జెఎంఎస్ ప్రభాకర్, రాఘవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## తగ్గులి మండల ఎం.పి.పి ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

**తుగ్గలి,మార్చి 26,ప్రభాతవార్త:** తుగ్గలి మండలం ఎం.పి.పి.ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హంద్రీనీవా ప్రాజెక్టు భూషేకరణ ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ పి.అజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం స్తానిక ఎం.పి.డి.వో.కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ నెల 27న ఉదయం 11 గంటలకు ఎం.పి.పి.ఉప



ఎన్నికపై ఎం.పి,.టి.సి.లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో ఎం.పి.పి.ని ఎన్నుకోవడానికి ఎన్నిక జరుగుతుందన్నారు. ఎం.పి.పి. స్థానం బీసీ మహిళకు కేటాయించడం వలన మహిళలు మాత్రమే అర్హులన్నారు. ఒక వేళ ఈ సమావేశానికి తగిన ఎం.పి.టి.సి.ల కోరం లేక పోతే ఒక గంట పొడిగించి 12 గంటల వరకు పొడిగిస్తామని, అప్పటికి కోరం లేక పోతే శుక్రవారం రోజుకు వాయిదా వేస్తామని, ఆరోజు కూడా తగిన కోరం లేక పోతే రాష్ట్ర ఎన్నికల అధికారికి పూర్తి నివేదిక పంపుతామని ఆయన తెలిపారు, అక్కడి నుండి అనుమతి వచ్చిన తరువాత ఎం.పి.పి. ఉప ఎన్నిక జరుగుతుందని ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ సమావేశంలో ఎం.పి.డి.ఓ. విశ్వమోహాన్, జూనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మవ పాల్గొన్నారు. గతంలో ఎం.పి.పి.గా ఉన్న ఆదెమ్మ రెండున్నర ఏళ్ళ అనంతరం రాజీనామా చేయడంతో అప్పటి నుండి మండల ఉపాధ్యాక్షుడుగా ఉన్న ఎర్రనాగప్ప కొనసాగారు. మహిళలకు రిజర్వ్ అయిన స్థానం కాబట్టి ఉప ఎన్నిక అనివార్యం కావడంతో నోటీఫికేషన్ వెలువడింది. దాని ప్రకారం ఉప ఎన్నికకు అధికారులు ఏర్పాటు చేశారు.

## సంచార చికిత్సకార్యక్రమం ఆకస్మిక తనిఖీ

**వెల్దుర్తి, మార్చి26,ప్రభాతవార్త :**

రామళ్లకోట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని వెల్దుర్తి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో బుధవారం నిర్వహిస్తున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్.రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గర్బిణీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మాతాశిశు సంరక్షణ కార్డు గురించి అవగాహన కల్పించారు.మాతా



శిశుమరణాలను సమర్థవంతంగా నిర్మూలించాలంటే గర్భిణీల వివరాలు,వారికి అందిస్తున్న వైద్యసేవలు,ముమ్ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర వివరాలను మాతా శిశుసంరక్షణ కార్డు నమోదు చేస్తారన్నారు.మొదటినెల గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యేదాకా అందించిన వైద్యం,అందించాల్సిన వైద్యం వ్యాధినిరోధక టీకాలు తదితర వివరాలన్నీ ఈ కార్డులో నమోదు చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.భువనతేజ,సామాజిక ఆరోగ్య అధికారి మౌనిక,ఆరోగ్య కార్యకర్త బుచ్చమ్మ,ఆశా కార్యకర్తలు,ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాల ప్రహరికి రంధ్రం..

**-పోలీసులకు ఫిర్యాదు..పరిశీలించిన ఎస్ఐ..**

**కోసిగి, మార్చి 26, ప్రభాతవార్త :** కోసిగి బాలికల ఉన్నత పాఠశాలకు ఏర్పాటు చేసిన ప్రహరి(కాంపౌండ్)కు మరోసారి రంధ్రం చేసారు..గత వారం రోజుల క్రితం ఈ ప్రహరికి కొంతమందిఅకతాయిలు రంధ్రం చేసి అక్కడి నుండి పాఠశాల లోపలకి వస్తున్నట్లు హెచ్ఎంకు తెలియడంతో దానిని వెంటనే సిమెంట్, ఇటుకలతో మూసివేసారు..అయితే మరోసార మంగళవారం రాత్రి అదే ప్రాంతంలో ప్రహరికి



మూసివేసిన గోడకు రంధ్రం చేయడంతో గమనించిన హెచ్ఎం నాగేశ్వరీదేవి ఈవిషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసింది.. పాఠశాలలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్న వేళ ఎవరో తెలియని అకతాయిలు ఇలా పాఠశాల ప్రహరిగోడకు రంధ్రం చేయడం హెచ్ఎం ఆందోళన చెందింది.. పరీక్షలు జరిగి సమయంలోనే గోడకు పెద్ద రంధ్రం చేయడంతో దానిని మూసి వేసినప్పటికిమరోసారి అదే ప్రాంతంలో గోడకు రంధ్రం చేయడం విడ్డూరంగా ఉన్నట్లు తెలుస్తోంది.. దీంతో పాఠశాల హెచ్ఎం జరుగుతున్న ఈ తతాంగంను వెంటనే రాతపూర్వకంగా ఎస్ఐ హనుమంతరెడ్డికి ఫిర్యాదు చేసింది..బుధవారం ఎస్ఐ హనుమంతరెడ్డి పాఠశాలను చేరుకుని గోడకు చేసిన రంధ్రంనుగమనించి హెచ్ఎం నాగేశ్వరీదేవితో మాట్లాడారు..ఎవరిపైన అనుమానం ఉంటే చెప్పాలని, మరోసారి ఇలా జరుగకుండా ఈ పాఠశాల చుట్టు నిఘాఏర్పాటు చేస్తామని ఎస్ఐ తెలిపారు..కాగా రంధ్రం చేసి చోటను మూసి వేయాలని ఎస్ఐ సూచించారు.. ఈ మేరకు పాఠశాల ప్రహరి గోడకు ఏర్పడినరంధ్రంను మరోసారి మూసి వేసారు.. మరి పోలీసుల నిఘా ఎలా ఉంటుందో చూడాల్సిందే మరి..

## ఆదోని బార్ అసోసియేషన్‌లో ముగిసిన ఎన్నికల నామినేషన్లు

**ఆదోనిలీగల్, మార్చి26, ప్రభాతవార్త;** ఆదోని బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులకు సంబంధించిన 2025-26 సంత్సరానికి గానూ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం సాయంత్రానికి ముగిసింది. అధ్యక్ష పదవికిగానూ వి.శ్రీరాములు, పి.మధుసూదన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎల్.కె.జీవన్‌సింగ్, బి.నెట్టేకంటయ్యలు,



ఉపాధ్యక్షులుగా జె.వెంకటేశ్వర్లు, ఎం.వి.లోకేష్‌కుమార్‌లు, జాయింట్ సెక్రటరీలుగా పి.రాజారత్నం, బి.ఖలందర్‌లు నామినేషన్లు వేయగా, యునానమస్‌లుగా ట్రెజరర్‌గా టి.రవీంద్ర, లైబ్రేరియన్లుగా మస్తాన్‌వలి, స్పోర్ట్స్ సెక్రటరీగా విష్ణుకశ్యప్‌లు ఉన్నారు. ఈనెల 27వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, ఏప్రిల్ 2న పోలింగ్ ఉంటున్నట్లు ఎన్నికల అధికారులు విజయభాస్కర్‌రెడ్డి, సోమశేఖర్, కె.హనుమేష్‌లు తెలిపారు. ఏదేమైనా ఆదోని న్యాయాదుల సంఘం ఎన్నికలు ఆదోని కోర్టు బార్ అసోసియేషన్ రసవత్తరంగా కొనసాగే రీతిలో ఉంటున్నట్లు కనిపిస్తోంది. గెలుపు గుర్రాలెవరో వేచి చూడాలి.

## రబీ వరిని జాగ్రతంగా కాపాడుకోండి

**గుల్లదుర్తి(కోవెలకుంట్ల)మార్చి 26, ప్రభాతవార్త**

రైతులు రబీలో సాగు చేసిన వరి పంట ప్రస్తుతము పొట్టి దశలో ఉందనిఈ సమయంలో పంటను జాగ్రతంగా కాపాడుకోవాలని ఎఓ నిరంజన్ యాదవ్ చెప్పారు. బుదవారము పొలం పిలుస్తోందిరా అనే కార్యక్రమాన్ని మండల పరిదిలోని గుల్లదుర్తి గ్రామంలో నిర్వహించారు. ఈసందర్భముగా అర్‌బికె



నందు సమీవేషము నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోని వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. అనంతరము కుందూ కింద రబీలో రైతులు సాగు చేసిన వరి పంటను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు ప్రస్తుతము పంట పొట్ట దశలో ఉందని ఈ సమయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకుని పంటను కాపాడుకోవాలని కోరారు.

## రీ సర్వే రైతులకు ప్రయోజనము చేకూరుస్తుంది

**వల్లంపాడు,పొట్టిపాడు(కోవెలకుంట్ల) మార్చి 26,ప్రభాతవార్త**

రైతులకు సంబందించిన పొలాలను రీ సర్వే చేయించుకోవడము రైతులకు ఎంతో ప్రయోజనమని తహాశీలుదారు ప్రవీన్‌కుమారరెడ్డి అన్నారు. బుదవారము రీ సర్వేపై మండల పరిదిలోని వల్లంపాడు, పొట్టిపాడు గ్రామాల్లో తహాశీలుదారు ప్రవీన్‌కుమారరెడ్డి అద్వర్యంలో రెండు గ్రామాల్లో ర్యాలీ చేపట్టారు. ఈసందర్బముగా తహాశీలుదారు మాట్లాడుతూ ఈ




సర్వేచేయించుకోవడము వల్ల మీకు ఎంతో ప్రయోజనమని చెప్పారు. పొలాల గట్ల మద్య చాలా గ్రామాల్లో వివాదాలు చేలరేగుతున్నాయని అలాంటి సమస్యల పరిస్కారమునకు ఈ రీ సర్వే ఎంతో శ్రేయస్సుకరమని చెప్పారు. ఈకార్యక్రమంలో వల్లంపాడు సర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి, పొట్టిపాడు సుందరేఊశ్వరరెడ్డి, నాగేంద్రరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## రైతులు పంట వివరాలను నమోదు చేసుకోండి

**చాగలమర్రి, మార్చి 26, ప్రభాతవార్త**

రైతులు వారు పండించిన పంట నమోదు వివరాలను సమీప మీసేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రంగనే తాజీ సూచించారు. బుధవారం మండలకేంద్రమైన చాగలమర్రి గ్రామ రైతులతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో రంగనేతాజీ మాట్లాడుతూ మొక్కజొన్న, సజ్జ పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను వివరించారు. తదుపరి రాబోవు వేసవి కాలం దృష్ట్యా లోదుక్కులు చేసుకోవడం మంచిదన్నారు. తద్వారా భూమిలో ఉండే పురుగులు, తెగుళ్ల అవశేషాలు ఎండవేడికి నశించిపోతాయన్నారు. ప్రభుత్వం కంది రూ.7,550, మినుము రూ.7,400, శనగ రూ.5,650 క్వింటాలుకు మద్దతు ధరతో కంది,మినుము, శనగ పంటను కొనుగోలు చేయుటకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసిందన్నారు. పంటను అమ్మదలచిన రైతులు మీ పంట నమోదు వివరాలు తీసుకుని రైతుసేవా కేంద్రం నందు కొనుగోలు కొరకు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన రైతువిశిష్ట సంఖ్య ప్రాధాన్యతను వివరించి ప్రతి రైతు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కృషితోనే ఎస్సీ వర్గీకరణ

**ఆలూరు,మార్చి 26,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణమాదిగ,రాష్ట్ర అధ్యక్షుడు ఆర్జే ప్రకాష్ మాదిగ కృషి వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు చిప్పగిరి లక్ష్మినారాయణ, తాలుకా అధ్యక్షుడు కత్తి రామాంజనేయులు తెలిపారు. బుధవారం స్తానిక ప్రభుత్వ వసతి



గృహంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు మాదిగల 30 ఏళ్ళ పోరాటం కూటమి ప్రభుత్వంలో నెరవేరిందన్నారు. ఇందు కోసం ఎంతో ప్రాణత్యాగాలు చేశారని, వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో అమోదం పొందిన గత ప్రభుత్వంలో జగన్ పట్టించుకోలేదన్నారు. సి.ఎం.చంద్రబాబు దృష్టి సారించి ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తెచ్చారన్నారు. సుప్రీం కోర్టు కూడా ఇందుకు సానుకూలంగా తీర్పు ఇవ్వడం హార్షణీయం అన్నారు. మాదిగలు చంద్రబాబు మేలును మరువలేన్నారు. ఈ సమావేశంలో నాయకులు వీరేష్.గోవర్ధన్, మహాలింగ, మల్లికార్జున, గోవింద్,శంకర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సంవత్సరం ముగింపుగా సందర్బంగా.. క్రయ విక్రయాలు నిలుపుదల

**కల్లూరు, మార్చి 26, ప్రభాతవార్త:** కర్నూలు మార్కెట్‌యార్డు ట్రేడర్స్ అసోసియేషన్ వారి అభ్యర్థన మేరకు ఆర్థికసంవత్సరం ముగింపు సందర్భంగా యార్డు నందు లావాదేవీలు జరపలేమని పేర్కొన్నారు. ఈనెల 28-03-2025 నుండి 01-04-2025 వరకు అన్ని రకముల పంట ఉత్పత్తుల యొక్క క్రయ విక్రయాలు జరపబడవని రైతు సోదరులకు మార్కెట్‌యార్డు అధికారులు పేర్కొన్నారు.

## పేదలకు మూడు సెంట్ల స్థలం ప్రభుత్వం కేటాయించాలి

**గోనెగండ్ల,మార్చి,26,ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతి పేదకు మూడు సెంట్ల స్థలం,ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని అలాగే ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఆనంద్ బాబు డిమాండ్ చేశారు.బుధవారం



సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్యయాత్ర కార్యక్రమంలో బాగంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఆనంద్ బాబు,కరుణాకర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.కరెంట్ బిల్లులు పెంచమని చెప్పిన ప్రభుత్వ పెద్దలు నాలుగు నెలలలోనే రూ.16వేల కోట్లు విద్యుత్ బారంను ప్రజలపై మోపారని వారన్నారు.ఇల్లులేని నిరుపేదలకు ఇంటిస్థలంతోపాటు ఇండ్లను నిర్మించి ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని కోరారు.అలాగే ప్రతి గ్రామంలో పలు సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నభిరసూల్,కాజ, నరసింహులు, అజీజ్‌మియ్యా, రాజు,మునెప్ప, బతకన్న,దేవదాసు,లింగన్న,పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి




**ఆదోని మార్చి 26 ప్రభాతవార్త.** ఆదోని పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మున్సిపల్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ముందుగా సిఐటియు కార్యాలయం నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ, సీనియర్ నాయకులు వీరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ఆదోని మొదటి మున్సిపాలిటీ,దాదాపు 160 సంవత్సరాల చరిత్ర కలిగిన మున్సిపాలిటీ నందు అనేక మంది పాలకులు మారిన సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తాండవిస్తున్నాయని వారు తెలిపారు.ఆదోని పట్టణ మున్సిపాలిటీ నందు కౌన్సిల్ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ కౌన్సిల్ సమయాన్ని వృధా చేస్తున్నారు తప్ప ప్రజా సమస్యలపై చర్చించి పట్టణ సమస్యల పరిష్కారానికై చొరవ ఏమాత్రం చూపడం లేదని వారు తెలిపారు. ఆదోని పట్టణ జనాభాకు అనుగుణంగా పట్టణంలో మంచినీటి సమస్య పరిష్కారానికి అదనంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై బైపాస్ రోడ్డు బందరు వెంటనే పూర్తి చేయాలని వారు తెలిపారు.ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పున ప్రారంభించాలని వారు కోరారు. పట్టణం నడిబొడ్డున కూలడానికి సిద్ధంగా ఉన్న పాత పై ఓవర్ బ్రిడ్జి పునర్ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. కల్లుబావి స్మశానానికి ప్రవాహారీ కూడా నిర్మించి నీటి సౌకర్యం కల్పించాలని, అరుణ్ జ్యోతి నగర్ నందు స్త్రీలకు మరుగుదొడ్లు నిర్మించాలని, మైనార్టీ కాలనికి ప్రధాన రోడ్డు సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానంగా ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు ఎంఆర్ఐ, సిటీ స్కాన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. ఇలాంటి సమస్యలపై స్థానిక అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి అనుపమ గారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సిపిఎం నాయకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తిప్పన్న, గోపాల్, పట్టణ కమిటీ సభ్యులు నాగరాజు, వీరేష్, వెంకటేష్, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, అజీమ్ ఖాన్, మల్లయ్య ,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వేగవంతం చేయండి

**– ఫీల్డ్ వర్క్ పేరుతో విధులకు దుమ్మా కొడితే చర్యలు : ఎంపీడీఓ వరలక్ష్మి**



**హాలహర్వి, మార్చి26, ప్రభాతవార్త;** ఇంటింటి సర్వే వేగవంతం చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలోని అర్ధగేరి సచివాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో సిబ్బంది హాజరు, మూమెంట్ రిజిస్టర్ తదితర రికార్డులను పరిశీలించారు. సచివాలయంలో కొంతమంది సిబ్బంది అనుమతి లేకుండా ఫీల్డ్ వర్క్ పేరుతో విదులకు దుమ్మా కొడుతున్నారని సిబ్బందిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటి సర్వే, ఈకేవైసీ, హౌస్ హోల్డ్ సర్వే చేయకుండా విధులకు దుమ్మా కొడితే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. సర్వే పూర్తి అయ్యేంతవరకు ఎవరూ సెలవులపై వెళ్లకూడదని ఆదేశించారు. మండలంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తమకు చెప్పకుండా ఫీల్డ్ వర్క్ పేరుతో విధులకు దుమ్మా కొడుతున్నారని ఆమె మండిపడ్డారు. ఎవరిని అడిగి మీరు ఫీల్డ్ వర్క్‌కు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఫీల్డ్ వర్క్ పేరుతో విధులకు దుమ్మా కొట్టే సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈమె వెంట పంచాయతీ కార్యదర్శి ఈరన్న ఉన్నారు.

## కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్



**కర్నూలు హాస్పిటల్, మార్చి 26, ప్రభాతవార్తః** యూనివరి ్శటి కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈటెస్ట్‌లో 18 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కట్టా వెంకటేశ్వర్లు, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వివిఎస్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ మహిళలకు ఈరోజుల్లో కరాటే, ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ కొరకు మరియు ఆరోగ్యం కూడ మెరుగుపడుతుందన్నారు. అనంతరం బ్లాక్ బెల్ట్ అండ్ బ్రౌన్ బెల్ట్‌లు సాధించిన విద్యార్థినిలకు బెల్ట్‌లు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కె కృష్ణవేణి, బి సుహాషిని, ఎస్ సుస్మిత, టి మహేశ్వరీ, జి అఖిల, యు లావణ్య, బి అఖిల, కె అంజలి, ఎన్ రమాదేవిలు బ్లాక్ బెల్టులు సాధించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.దేవికారాణి, డిపార్టుమెంట్ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జీ డా.విష్ణు వందన, లెక్చరర్ టి మౌనికలు పాల్గొన్నారని మాస్టర్ టి శ్రీనివాసులు తెలిపారు.

## యువత విద్య, ఉపాధి హక్కుల కోసం ఉద్యమించాలి



**నంద్యాల టెక్కె, 26 మార్చి, ప్రభాతవార్త:** యువత విద్య, ఉపాధి హక్కుల కోసం ఉద్యమించాలని అలాగే మే 15న తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ 17వజాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.రంగనాయుడు పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణం సీపీఐ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగోను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మే 15 నుండి 18వరకు జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయడానికి ప్రతి యువకుడు సైనికుడిలా పనిచేయాలన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి రాగానే తప్పించుకుంటున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు బాబా ఫకృద్దీన్, సుంకయ్య, ప్రసాద్, శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ నాయకులు నాగరాముడు తదితరులు పాల్గొన్నారు.

## సంతమార్కెట్‌లో నీటి సౌకర్యం

**–నూతన బోరు ఏర్పాటు**



**రుద్రవరం, మార్చి 26, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రు ద్రవరం మేజర్ గ్రామపంచాయతీ సంతమార్కెట్‌లో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు సర్పంచ్ బైరీవిజ యలక్ష్మి ఆధ్వర్యంలో నూతనంగా బోరు ఏర్పాటుచేశారు. మార్కెట్‌లో నిత్యావసర సరుకులు, కూరగాయాలు విక్రయించే వ్యాపారులు కొనుగోలు చేసేందుకు వచ్చే వినియోగదారుల తాగునీటి ఇబ్బందిని తొలగించేందుకు గ్రామపంచాయతీ నిధులతో బోరు వేసినట్లు ఇఓ సుబ్బారావు బుధవారం తెలిపారు. బోరు వేసే పనులను సర్పంచ్ భర్త బైరీ బ్రహ్మం దగ్గరుండి పర్యవేక్షించారు. మార్కెట్‌లో తాగునీటిసమస్య తలెత్తకుండ నూతనంగా బోరు వేయించడం వల్ల సమస్య పరిష్కారమైందని వారు తెలిపారు.

## ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాంను సందర్శించిన లోక్‌అదాల్ జడ్జీ

**– బాదిత విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసిన బార్ అసోసియేషన్**



**కోడుమూరు, మార్చి 26, ప్రభాతవార్త :** కోడుమూరు ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని బుధవారం జిల్లా లోక్ అదాలత్ జడ్జీ లీలా వెంకట శేషాద్రి సందర్శి ంచారు. జడ్జీతో పాటు బార్ అసోసియేషన్ లాయర్ల బృందం కూడా ఇక్కడకు రావడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జీ అక్కడికి వచ్చిన బాదిత విద్యార్థుల తల్లీదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులపై జరిగిన దాడి హేయమైన చర్య అన్నారు. ఈ సంఘటనపై న్యాయ విచారణ జరుగుతోందన్నారు. అలాగే ఇక్కడకు వచ్చిన జిల్లా బార్ అసోసియేషన్ సినియర్ లాయర్ల బృందం కూడా విద్యార్థులను పరామర్శించారు. అనంతరం వారికి కొంత ఆర్థిక సహాయం అందించారు. కోడుమూరులో ప్రభుత్వ ఎస్సీ హాస్టల్‌లో జరిగిన ఘటనపై సందర్శించేందుకు వచ్చిన లాయర్ల బృందంకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు లింగం బాలక్రిష్ణయ్య విద్యార్థులపై జరిగిన దాడికి గురించి వివరించారు. అనంతరం బాలక్రిష్ణయ్య కూడా బాదిత విద్యార్థులకు మూడు జతల దుస్తులను జడ్జీ ద్వారా అందజేశారు. ఈ పర్యటనలో బార్ అసోసియేషన్ సినియర్ లాయర్లు వి.నాగలక్ష్మీదేవి, ఎం.రవిబాబు,బంగి సుధీర్,మనోజ్, రాజశేఖర్,రమాకాంత్,రఘువీర్,సురేఖ,ధరణిలు ఉన్నారు.

## ఆట పాటలతో నాణ్యమైన విద్యను అందించాలి

**– అదనపు సిడిపిఓ మంగవలి –ముగిసిన శిక్షణా తరగతులు**



**పాములపాడు (రూరల్), మార్చి 26, ప్రభాతవార్తః** అంగన్‌వాడీ టీచర్లు ప్రీ స్కూల్ పిల్లలకు ఆట పాటలతో నాణ్యమైన విద్య ను అందించాలని ఐసిడిఎస్ నందికొట్కూరు ప్రాజెక్టు అదనపు సిడిపిఓ మంగవలి తెలిపారు. మండలంలోని తుమ్మలూరు గ్రామంలో జడ్పీహెచ్ హైస్కూల్ నందు జరుగుతున్న అంగన్‌వాడీ టీచర్ల శిక్షణ తరగతులను బుధవారం సిడిపిఓ పరిశీలించారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లకు వారి నైపుణ్యాన్ని పెంచేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యను బోధించడంలో బాల్య సంరక్షన, ప్రీస్కూల్ విద్యాబోధన, పోషణ ట్రాక్టర్, ఎత్తులు, బరువులు తదితర అంశాలపై వారి నైపుణ్యాన్ని పెంచేందుకు ఈశిక్షణా తరగతులు వారికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. టీచర్లు వారి నైపుణ్యాన్ని పెంపొందించుకొని 0 నుండి 6 సంవత ్సరాలలోపు పిల్లలకు మరింత సేవలు అందించేందుకు శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు వెంకటేశ్వరమ్మ, లలిత ప్రభావతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కంబలదిన్నె నుండి ఎమ్మిగనూరు వరకు డబల్‌లైన్ రోడ్డు వేయాలి

**– రూ.22కోట్ల నుండి రూ.6కోట్లకు నిధులు కుదించడం తగదు**



**పెద్దకడుబూరు,మార్చి 26,ప్రభాతవార్త**

మండల పరిధిలో కంబలదిన్నె నుండి ఎమ్మిగనూరుకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా తయారు కావడంతో గత ప్రభుత్వం రూ.22కోట్లతో డబల్ రోడ్డు మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని రూ.6కోట్లకు కుదించి సింగిల్‌లైన్ రోడ్డుకు ప్రతిపాదనలు పంపడం దారుణమని ఏఐఎస్‌ఎఫ్,డిఎస్‌వైఏ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నాగరాజుకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఖాజా, కృష్ణ, వెంకటేష్‌లు మాట్లాడుతూ ఈ రహదారి వెంబడి ఎన్నో గ్రామాల ప్రజలు ఎమ్మిగనూరుకు చదువుకొనుటకై రోజు వారి విద్యార్థులు వందల సంఖ్యలో తిరిగి వస్తుంటారని మరియు కూలీలు,ఉద్యోగులు తదితరులు ప్రయాణిస్తుంటారని దీంతో ఎప్పుడు ఈ రహదారి రద్దీగా ఉంటుందన్నారు. మరీ ముఖ్యంగా ఎమ్మిగనూరు నుండి కంబలదిన్నె మీదుగా ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రానికి భక్తులు తరచుగా వెళుతుంటారని రోడ్డు అధ్వాన్నంగా తయారు కావడంతో అటు విద్యార్థులు,ప్రజలకు నరకయాతన తప్పడం లేదన్నారు. గత ప్రభుత్వంలోనే రోడ్డు పూర్తి చేయాల్సి ఉండగా నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలైనా రోడ్డు వేయకపోవడం దారుణమన్నారు. తక్షణమే ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచకుని డబల్‌లైన్ రోడ్డు వేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఆధునిక వైద్య విధానాలతో మెరుగైన ఫలితాలు




**నంద్యాల టెక్కె, 26 మార్చి, ప్రభాతవార్త:** ఆధునిక చికిత్స వైద్య విధానాలతో ఎముకల క్యాన్సర్‌ను మెరుగైన ఫలితాలు సాధించడానికి అవకాశం ఉందని అమోర్ హాస్పిటల్ ఎండీ, ఎముకలు, కీళ్ల క్యాన ్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కిశోర్‌రెడ్డి తెలిపారు. నంద్యాల వైద్య సంఘం ఆధ్వర్యంలో హైదర్‌బాద్‌కు చెందిన అమోర్ హాస్పిటల్ సహకారంతో బుధవారం నంద్యాల ప్రాంత వైద్యులకు ఎముకలు కీళ్ల చికిత్సలలో ఆధునిక పరిణామాలు అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్‌రావు అధ్యక్షతన కార్యదర్శి డాక్టర్ పనిల్‌కుమార్ నిర్వహణలో జరిగిన ఈసదస్సును ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సును ప్రారంభించారు. సదస్సులో వైద్యులు కిశోర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునిక పరికరాల సహకారంతో నెలల పిల్లల నుండి వృద్ధుల వరకు ఆధనిక చికిత్సలతో నిర్ధిష్ట ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అవయవాలకు ప్రమాదాలలో వికలత్వం వస్తే మామూలు స్థాయికి తీసుకువచ్చే పునర్మిర్మాణ శస్త్ర చికిత్సలు గొప్ప వరంగా మారాయని తెలిపారు. ఈసదస్సులో వైద్యులు గెలివి సహదేవుడు, విజయభాస ్కర్‌రెడ్డి, కాతా మధుసూదన్‌రెడ్డి, అనిల్‌కుమార్, వసుధరాణి, అమోర్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ సీతారామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులు బీమా పథకాలను వినియోగించుకోవాలి

**– కెనరా బ్యాంకు మేనేజర్ నాగార్జున**



**మంత్రాలయం,మార్చి 26,ప్రభాతవార్త:**

మంత్రాలయం శాఖ కెనరా బ్యాంకులోని ఖతాదారు లందరూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల బీమా పథకాలను వినియోగించుకోవాలని బ్యాంకు మేనేజర్ ఆళ్ళగడ్డ నాగార్జున అన్నారు. మంత్రాలయం పట్టణానికి చెందిన డోమ నరసింహులు అనే ఖాతాదారుడు గతకొద్ది రోజులక్రితం సాధారణ మరణం చెందడంతో పిఎంజెజెవై(ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన)పథకంలో సభ్యులుగా ఉన్నాడన్నారు.ఇందులో భాగంగా నరసింహులుకు ప్రభుత్వం రూ.2 లక్షలు బీమా నగదును మంజూరు చేసిందన్నారు.ఈ చెక్కును నరసింహులు కుటుంబ సభ్యులకు అందజేశారు.కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని,బీమా పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్‌లు లక్ష్మిరెడ్డి,మనోహార్ ఆర్థిక అక్షరాస్యత సభ్యులు లక్ష్మణ్ణ,ఉరుకుంద,క్యాషియర్ పుష్పలత,రవి,సూరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఫ్లైయింగ్ స్క్వాడ్

**హాలహర్వి, మార్చి26, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్విలో బుధవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ అబ్రహం పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా కాపీలు రాస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రశ్నా పత్రాలు తదితర రికార్డులు పరిశీలించారు. 441 మంది విద్యార్థులకు గానూ ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీరు, వైద్యం తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**హాలహర్వి, మార్చి26, ప్రభాతవార్త;** రైతులు పొలంబడి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ శివశంకర్ అన్నారు. బుధవారం మండలకేంద్రమైన హాలహర్వి, మండలంలోని బాపురం గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగుకు ముందు మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే పంటల మార్పిడి వల్ల చీడ, పీడల నివారణ, తెగుళ్ల సోకవన్నారు. ముఖ్యంగా ప్రతి రైతు సాగుచేసిన పంటలను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు విజయ్, ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

## భానుముక్కల గ్రామానికి త్రీఫేస్ పనులకు భూమిపూజ



**పాములపాడు (రూరల్), మార్చి 26, ప్రభాతవార్తః**

ప్రభుత్వం ఆర్డీఎస్ఎస్ పథకం కింద జిల్లాలో 249 గ్రామాలకు త్రీఫేస్ కరెంటు దశలవారిగా అమలుపరచ నుంది. అందులో భాగంగా భాను ముక్కల గ్రామానికి త్రీఫేస్ కరెంటు పనులను ఎలక్ట్రికల్ ఏఈ అబ్దుల్ అబిబ్ ఆధ్వర్యంలో భూమి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి టిడిపి మండల నాయకులు బి వెంకటేశ్వర్‌రావు, లైన్‌మెన్ నాగిరెడ్డిలు పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు ఈసందర ్బంగా వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గ్రామాలకు త్రీఫెస్ కరెంటు ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు. గ్రామాల్లో త్రీఫెస్ కరెంటు ఇవ్వడం ద్వారా పరిశ్రమలు, మిల్లులు పెట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. 24 గంటల కరెంటు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రైతులు పెద్దస్వామి, రామకృష్ణ, సతీష్, రాజు, పాపారాయుడు, దస్తగిరిలు పాల్గొన్నారు.

## ఫాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ జరిపించాలి

**ఆలూరు,మార్చి 26,ప్రభాతవార్త:**

ప్రముఖ క్రైస్తవ బోధకుడు ఫాస్టర్ మృతిపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆల్ ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డా.కోటమలిగే ఆనంద్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫాస్టర్ ప్రవీణ్ మరణంపై క్రైస్తవులకు ఉన్న అనుమానాలు నివృత్తి చేయాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ నెల 25న రాజమండ్రి వద్ద పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రక్కన చనిపోయి పడి ఉండడం పట్ల పలు అనుమానాలు ఉన్నాయని కావున ప్రభుత్వం వెంటనే విచారణ చేసి దోషులను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు..



**మిడుతూరు మార్చి 26 ప్రభాతవార్త:** మండలంలోని పై పాలెం గ్రామంలో కొన్ని ప్రాంతాలలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతుండడంతో ప్రమాదకరంగా మారాయని స్థానికులు అంటున్నారు. గ్రామంలో ఇటీవల ప్రధాన రహదారులపై సిసి రోడ్ల నిర్మాణం జరిగింది. దీంతో రహదారి ఎత్తు పెరిగింది. కాగా ప్రస్తుతం ఆ ప్రాంతాలలో వాహనాలు రాకపోకలు అధికంగా సాగుతుండడంతో తీగలు వాహనాలకు తగిలే పరిస్థితి నెలకొంది. దీంతో ఎప్పుడైనా విద్యుత్ గల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయాలలో ఈ తీగలు కిందికి వేలాడే దృశ్యాలు కనపడకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ఈ ప్రాంతాన్ని ట్రాన్స్కో అధికారులు పరిశీలించి విద్యుత్ తీగలు ఎత్తు ఉండేలా విద్యుత్ స్తంభాలు మార్చాల్సిన అవసరం ఉందని వెంటనే ఈ ఈ సమస్య పరిష్కారానికి విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## 100 లేబర్ టార్గెట్ పూర్తిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లను అభినందించిన ఎంపీడీవో..



**మిడుతూరు మార్చి 26 ప్రభాతవార్త:** మిడుతూరు మండలంలో ఎన్ ఆర్ ఈ,జి ఎస్ కింద లేబర్ టార్గెట్100 టార్గెట్ పూర్తిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లను, టెక్నికల్ అసిస్టెంట్ లను ఎంపీడీవో దశరథ రామయ్య అభినందించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో 20 24 2025 సంవత్సరంలో ప్రభుత్వం కేటాయించిన లేబర్ టార్గెట్ ను 100 పూర్తయిన సంద ర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. అదేవిధంగా గోకులం షెడ్యూల్ టార్గెట్ కూడా పూర్తి చేయాలని ఎంపీడీవో సూచించారు. అదేవిధంగా మండలంలో 1500 మంది లేబర్ కు పనులు కల్పించిన టార్గెట్ ను కూడా రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జయంతి, ఈసీ రాములమ్మ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో విజయానికేతన్ జయకేతనం.



**పాణ్యం మార్చి 26 ప్రభాతవార్త:** 26 సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశానికై నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశపరీక్ష ఫలితాలలో మండలంలోని విజయానికేతన్ పాఠశాల ల విద్యార్థులు సత్తా చాటి నట్లు పాఠశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి అన్నారు. నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం అధిక సంఖ్యలో నవోదయలో మరియు సైనిక పాఠశాలలో సీట్లు సాధిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే తన లక్ష్యమని అలాగే ఐఐటి లాంటి సీట్లను గ్రామీణ ప్రాంత విద్యార్థులు సాధించినప్పుడే తన కల నెరవేరుతుం దన్నారు చక్కటి ఫలితాల కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను మరియు ప్రవేశ పరీక్షకు ఎంపికైన విద్యార్థులను అభినందించి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ మురారి వేణుగోపాల్, హాస్టల్ ఇన్చార్జ్ రాజశేఖర్ రెడ్డి, కోఆర్డినేటర్లు బ్రహ్మం జహీర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి : సర్పంచ్ కృష్ణవేణి



**హోళగుంద మార్చి 26 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెబ్బటం సర్పంచ్ కృష్ణవేణి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ ఉప సర్పంచ్ సవరప్ప అన్నారు ఈ సందర్భంగా గురువారం వార్డు సభ్యులతో సాధారణ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ నీళ్లను పొదుపుగా వాడుకోవాలని అన్నారు గ్రామంలోని ఇంటి పన్ను నీటి పన్ను అంగళ్ళ పన్ను ప్రతి ఒక్కరు కట్టి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు గ్రామంలోని పంచాయతీ ఆదాయ్నా తో వీధిలైట్లు డ్రైనేజీ సమస్యలు సిసి రోడ్లు పారిశుద్ధ పనులు చేపడతామని వారు తెలిపారు గ్రామంలోని పైపు లీకేజీ కొత్త కళాయి కనెక్షన్లు తదితర ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోవిందమ్మ భీమేష్ సతీష్ గ్రామస్తులు నర్సప్ప మల్లికార్జున గాదిలింగ శ్రీకాంత్ రాఘవేంద్ర నాగయ్య శిక్షావలి గోపాల్ పాల్గొన్నారు

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన ముస్లిం మైనార్టీ నాయకులు



**హోళగుంద మార్చి 26 ప్రభాతవార్త:** హోళగుంద ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై జి. దిలీప్ కుమార్ ను మండల తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు,కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు పరిరక్షించాలని ఎస్సై దిలీప్ కుమార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్,వాహీద్,సుబాన్, బి.అబ్దుల్ రెహిమాన్,జాకీర్,సలీం,ఎస్సై దిలీప్ కుమార్ ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేయండి



**హోళగుంద మార్చి 26 ప్రభాతవార్త:** పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా బుధవారం ఆలూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ తనయుడు యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు అనంతరం యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ తోవారు మాట్లాడుతూ 2019 లో నాటి తెలుగుదేశం పార్టీ హయాంలో ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులకు గాను పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయించాలన్నారు దాదాపుగా ఆరు సంవత్సరాలైనా చేపట్టిన పనులు కు బిల్లులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్దుల్ సుభాన్, తోక వెంకటేష్, ముల్లా మోయిన్, ఖాజా హసన్ తదితరులు పాల్గొన్నారు

## ముస్లింలపై కోట్ల కుటుంబానికి ఎనలేని అభిమానం



**ప్యాపిలి మార్చి26 ప్రభాతవార్త:** ముస్లింలపై కోట్ల కుటుంబానికి ఎనలేని అభిమానం ఉందని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. పేద ముస్లిం కుటుంబాలకు బుధవారం మైనార్టీ నాయకులు ఖాజాపీరా ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తోఫా పంపిణీ చేశారు. అనంతరం జామియా మసీదులోని ఇచ్చిన ఇఫ్తార్ విందులో ముస్లింలకు ఆమె స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ముస్లింలకు కోట్ల కుటుంబం అండగా ఉంటామని ప్రకటించారు. ఈద్గాకు ప్రహరీగోడను నిర్మించాలని కోరుతూ ముస్లింలు ఆమెకు విన్నవించారు. ఈద్గాకు ప్రహరీగోడను నిర్మించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకరరెడ్డి, అంకిరెడ్డి, గొల్ల రామ్మోహన్, పెద్ద పూజల ప్రసాద్ రెడ్డి, కలచట్ల ప్రసాద్,ఎస్కే.వలీ, సుభహాన్, భాష, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు...



# గ్రామీణుల్లో నవోదయం.. అవగాహనతో అభ్యుదయం..!

- సారా రక్కసి జోలికి వెళ్లమంటున్న పలు గ్రామాల ప్రజలు..
- నాటుసారా రహిత సమాజం కోసం ఎక్సైజ్ శాఖ కృషి...



**కోసిగి, మార్చి 26, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖలో ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణులకు అభ్యుదయం కలిగి, సమాజానికి చేటు తెచ్చే పనులు చేపట్టుకుండా మంచి మార్గంలో నడవడానికే ఈ నవోదయం 2.0 కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.. కర్నూలు జిల్లాకు పశ్చిమాన కర్ణాటక సరిహద్దులో ఉన్న కోసిగి, పెద్దకడబూరు మండలాలు ఒకప్పుడు నాటుసారాకు పెట్టింది పేరు..ఆయా గ్రామాల్లో ఏదో ఒకచోట సారా తాగి యువకులు చనిపోవడం జరుగుతుండేది. 20ఏళ్ల వయస్సున్న యువకులు ఈ సారా మహమ్మారికి బలై చనిపోయిన సంఘటనలు ఈ కోసిగి ఎక్సైజ్ సర్కిల్ పరిదిలో ఉండేది.. ఇప్పుడు పరిస్థితి మారింది. ఎక్కడ చూసిన ఏ గ్రామంలోనైనా ఉపాధి పనులకు వెళ్లేందుకు పోటీ పడుతున్నారు. ఒకప్పుడు సారా విక్రయాలను జీవనోపాదిగా మలుచుకున్న వారు ఇప్పుడు కూలీ పనులలో పాల్గొంటున్నారు. యువకులు సారాని విడనాడి జీవనోపాది మార్గాలను అన్వేషిస్తున్నారు.

**సత్ఫలితాలిచ్చిన నవోదయం 2.0:**
ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 కి ంద ఎక్సైజ్ పోలీసులు సారా తయారీ విక్రయ కేంద్రాలుగా ఉన్న గ్రామాలకు వెళ్లి అవగాహన కార్యక్రమాలు కల్పించారు. వ్యాపారులను 110 సిఆర్‌పిసి సెక్షన్ కింద బైండోవర్ చేసి తహశీల్దార్ ఎదుట హాజరు పర్చారు. ఇందులో భాగంగా కోసిగి ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిదిలో దాదాపు 50 మందిని బైండోవర్ చేసినట్లు చేసారు. అంతేకాక నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా అవగాహన పెంచుకుని సారా మానేయకుండా మళ్లీ వ్యాపారం చేసే వారిపై పీడి యాక్టు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా దీనిపై స్వయా




నా జిల్లా కలెక్టర్‌తో పాటుప్రొహిబిషన్, ఎక్సైజ్ కమీషనర్‌లు వేర్వేరుగా ప్రత్యేక దృష్టిని సారించి పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా పలు గ్రామాల్లో ఈ నాటుసారా వద్దు ప్రశాంతజీవితమే ముద్దు అనే నినాదంతో ఎక్సైజ్ శాఖ తరుపున జీపు జాతను ఏర్పాటు చేసి పలు చోట్ల అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుతోంది..

**తగ్గుముఖం పట్టిన కేసులు:**
ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో నవోదయం 2.0 కార్యక్రమం ప్రారంభించినపుడు కేసులుపై శ్రద్ధ కనపరిచనప్పటికి కేసులు అరుదుగా నమోదు అయ్యేవి. ఇక మార్చి నెల చివరిలో ఏలాంటి కేసులు నమోదు కాలేదని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు.

**సారా వ్యాపారుల్లో మార్పు వచ్చింది:** భార్గవరెడ్డి, ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ, కోసిగి సర్కిల్..
గతంలో ఈ సర్కిల్ పరిదిలోని రెండు మండలాల్లో సారా వ్యాపారం జోరుగా సాగేది. తుంగభద్ర నదికి సమీపంలో ఉండడంతో నాటుసార ప్రతి రోజూ కేసులు నమోదు చేసే వాళ్లం. నవోదయం 2.0 కార్యక్రమం కింద కోసిగి, పెద్దకడబూరు మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారాచాలా వరకు సారా అమ్మకాలు, తయారీలు నిలచిపోయాయి. చాలా మంది సారా వ్యాపారం వదలివేసి కూలి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఇలాంటి మార్పు కోసమే ప్రభుత్వం నవదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించింది. యువతను మంచి మార్గంలో నడిపించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తా

- ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ

**నంద్యాల, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి :**
కెసికాలువ, తెలుగుగంగ పరిధిలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ భరోసా ఇచ్చారు. నంద్యాలలోని తెలుగుగంగ కార్యాలయంలో బుధవారం కెసికెనాల్, తెలుగుగంగ అధికారులతో ఆళ్లగడ్డ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించే అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలుగుగంగ, కెసికెనాల్ ఆయకట్టు రైతులను సంబంధిత అధికారులతో మాట్లాడించి రైతుల విజ్ఞప్తి మేరకు చివరి ఆయకట్టువరకు నీరందించాలని అఖిలప్రియ అధికారులను కోరారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ రైతుల వద్ద తాను ఎప్పుడు రాజకీయాలు చేయనన్నారు. అధికారమైన, ప్రతిపక్షమైనా రైతు సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తానన్నారు. రైతుసమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన అంశాన్ని గుర్తుచేశారు. భవిష్యత్తులో నీటికొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు, అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటుచేసి పంటలు ఎప్పుడు వేయాలి, ఎంతవరకు నీరు అందుతుంది అన్నది రైతులు తెలుసుకుని పంటలు వేసి అధికారులు, రైతులు ఇబ్బందులు పడకుండ ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అఖిలప్రియ తెలిపారు. భవిష్యత్ తరాల వారికి ఇబ్బంది లేకుండ షెడ్యూలు ఏర్పాటుచేసి ఎవరు ఇబ్బందిపడకుండ చూస్తామన్నారు. గండ్లేరు రిజర్వాయరుకు సంబంధించి సంబంధిత మంత్రులతో మాట్లాడామన్నారు. రూ.100కోట్లతో ప్రాజెక్టును త్వరలో ప్రారంభిస్తారని అఖిలప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసికాలువ, తెలుగుగంగ అధికారులు, రైతులు, రైతునాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 28న మీ సమస్య-మా పరిష్కారం కార్యక్రమం

**కరూ ్నలు హాస్పిటల్, మార్చి 26, ప్రభాతవార్తః**



కర్నూలు నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈనెల 28న " మీ సమస్య – మా పరిష్కారం" అనే కార్యక్రమాని ్న మంత్రి టీజీ భరత్ ప్రారంభించనున్నారు. కర్నూలు నియోజకవర్గానికి చెందిన ప్రజలందరు మీ సమస్య-మా పరిష్కరం కార్యక్రమానికి వచ్చి సమస్యలు తెలియజేయవచ్చని మంత్రి టీజీ భరత్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రి కార్యాలయంలోని శ్రీఆర్యా ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈకార్యక్రమాన్నినిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాషాతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గ ్గంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయం ప్రకటనలో కోరింది.

## రామాలయ నిర్మాణానికి స్థలం



**ఆదోని మార్చి 26 ప్రభాతవార్త :**
అమరావతి నగర్ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో అమరావతి నగర్ ప్రజలతో కలిసి కౌన్సిలర్ లలితమ్మ ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి వాల్మీకి కలిసి వినతిపత్రం సమర్పించి వార్డు లోని న్యూ అమరావతి నగర్ కాలనీ దాదాపు 400 కుటుంబాలు నివాసం ఉంటున్నారని వారందరికీ హిందూ దేవాలయం లేదని అందువల్ల పండుగలకు, పెళ్ళిళ్ళు చేసుకొనుటకు పేద ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉందని కౌన్సిలర్ లలితమ్మ ఎమ్మెల్యే పార్థసారథి కి వివరించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా కాలనీలో దేవస్థానము నిర్మించుకోవడానికి రెవెన్యూ అధికారులతో మాట్లాడి స్థలం కేయించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను కలవడానికి వచ్చిన కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తో పాటుగా కాలనీ మహిళలు, యువకులు ఎమ్మెల్యే పార్థసారథి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, సీనియర్ నాయకుడు దేశాయ్ చంద్రన్న, అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్,వెల్లాల మధుసూదనశర్మ, నూర్జహాన్, పరుశురాం పెద్ద ఎత్తున కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించండి



**కర్నూలు హాస్పిటల్, మార్చి 26, ప్రభాతవార్తః**
పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్ ్టించి ఏడవ నెల నుండి అనుబంధ ఆహారం తినిపించాలని ఆరోగ్యకేంద్ర డెమో శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రాధమిక ఆరోగ్యకేంద్ర శ్రీరాంనగర్ పరిధిలోని నారాయణరెడ్డి నగర్ 62వ సచివాలయం నందు వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా డెమో శ్రీనివాసులు మాట్లాడుతూ గర్భవతులు ఐదు సంవత ్సరాలలోపు పిల్లలకు సమయానుసారంగా ఇవ్వాల్సి న టీకాలను మాతా శిశు సంరక్షణ కార్డు నందు సూచించిన తేది ప్రకారం క్రమం తప్పక ఇప్పించాలని తల్లులకు తెలియజేశారు. ఏటీకా వేస్తున్నాం ఆ టీకా ఏ జబ్బు రాకుండా నివారిస్తుంది అని తల్లులకు ఆశా మరియు ఆరోగ్యకార్యకర్తలు అవగాహన కలి ్పంచాలన్నారు. వడదెబ్బ నివరణ గురించి మాట్లాడుతూ ఉదయం 10 గంటలలోపు తమ పనులు ముగించుకొని నీడగల ప్రదేశాలలో ఉండాలని తప్పనిసరిగా బయట ఎండలో వెళ్లవలసినచో గొడుగు, టోపీ లేదా తలపై టవల్ పెట్టుకొని కాళ్ళకు చెప్పులు ధరించి వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటి డెమో చంద్రశేఖర్‌రెడ్డి, ఆరోగ్యకార్యకర్తలు శారద, అనిత, ఆశా కార్యకర్తలు వెంకరటమణమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన అఖిలప్రియ

**నంద్యాల, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి**



దొర్నిపాడు మండలం గుండు పాపల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రమేష్‌పై వైకాపా కార్యకర్తలు మంగళవారం రాత్రి దాడి చేయడంతో గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేష్‌ను, కుటుంబసభ్యులను పరామ ర్శించారు. అనంతరం అఖిలప్రియ కుటుంబసభ్యులతో మాట్లా డుతూ దాడికి పాల్పడిన వారిపై కేసునమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## నంద్యాల మీదుగా వారాంతపు సమ్మర్ స్పెషల్ రైళ్లు : ఎంపి డా.బైరెడ్డిశబరి

**నంద్యాల, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల జిల్లా మీదుగా సంత్రగచి(కలకత్తా) నుంచి యశ్వంత్‌పూర్(బెంగళూరు)వరకు వారాంతపు సమ్మర్ స్పెషల్ ట్రైన్స్ ఏప్రిల్ నెలలో మొత్తం 8ట్రిప్పులు నడువనున్నాయని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోకసభ టిడిపి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డిశబరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శబరి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని డోన్, జిల్లాకేంద్రం నంద్యాల రైల్వేస్టేషన్ మీదుగా ఏప్రిల్ నెలలో వారాంతపు రైలునెంబరు 02683 పాలిమార్ నుంచి యశ్వంత్‌పూర్ వరకు సమ్మర్ స్పెషల్ రైలు ప్రతిశుక్రవారం ఏప్రిల్ నెలలో 4, 11, 18, 25 తేదీల్లో మధ్యాహహ్నం 3.30గంటలకు నంద్యాల నుంచి బయలుదేరి డోన్‌మీదుగా యశ్వంత్‌పూర్‌కి అర్ధరాత్రి 12.25గంటలకు చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణంలో 02684 యశ్వంత్‌పూర్ (బెంగళూరు) నుంచి ప్రతి శనివారం ఏప్రిల్ 5, 12, 19, 26 తేదీల్లో ఉదయం 4.55 గంటలకు బయలుదేరి డోన్‌మీదుగా నంద్యాలకు మధ్యాహ్నం 12.20గంటలకు (శనివారం) చేరుకుని శాలిమర్ (కలకత్తా)కు బయలుదేరుతుందన్నారు. ఈ రైలు ట్రెయిన్ ఆన్ డిమాండుగా పరిగణించి దక్షణ మధ్య రైల్వే అధికారులు ఈ రూట్లో ప్రయాణికుల కోసం ఈ ఏప్రిల్ నెల 8ట్రిప్పులు నడుపుతారన్నారు. ఈ సౌకర్యం కల్పించిన దక్షణమధ్యరైల్వేకు ఎంపి శబరి ధన్యవాదాలు తెలియజేశారు. నంద్యాల పార్లమెంటు పరిధిలోని ప్రయాణికులు ఈ స్పెషల్‌రైలును సద్వినియోగం చేసుకోవాలని ఎంపి కోరుతున్నారు.



## వెల్దుర్తి మండల ఎంపిపి రేసులో.. దేశాయి లక్ష్మీదేవమ్మ

- ప్రిసైడింగ్ అధికారి తులసిదేవికి ధృవీకరణపత్రాలు అందిస్తున్న మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డితో బొమ్మనరవిరెడ్డి,శ్రీరాంరెడ్డి,జి.యస్.ఆరిఫ్..

**వెల్దుర్తి, మార్చి26, ప్రభాతవార్త**
వెల్దుర్తి మండలంలోని యల్.నగరం గ్రామ ఎంపిటిసి సభ్యురాలు దేశాయి లక్ష్మీదేవమ్మ వైకాపా తరపున వెల్దుర్తి మండల ఎంపిపి రేసులో నిలిచారు.వెల్దుర్తి ఎంపిపిగా ఉన్న బొమ్మన సరళారవిరెడ్డి వివిధ కారణాలతో రాజీనామా చేయడంతో ప్రభుత్వం మండల ఉపాధ్యక్షులైన గోవర్ధనగిరి ఎంపిటిసి మిద్దె రంగయ్యను ఎంపిపిగా నియమించారు.అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈనెల27న ఎంపిపి ఎన్నికలు నిర్వహించాలని నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎంపిపి సీటు ఖాళీపై అధికారులు ఎంపిటిసిలకు నోటీసులు అందజేశారు.వారు ఎన్నికల సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం



ప్రిసైడింగ్ అధికారి తులసిదేవికి ఎంపిపి ఎన్నికకు సంబంధించి ధృవీకరణపత్రాలను మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి,వెల్దుర్తి ఎంపిటిసి సభ్యులు బొమ్మనరవిరెడ్డి,వైకాపా నాయకులు శ్రీరాంరెడ్డి, జియస్.ఆరిఫ్‌తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ సుహాసినమ్మతో కలిసి ఆమె మాట్లాడుతూ ఈనెల27న గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం10.30 నిమిషాలకు ఎంపిపి ఎంపిటిసిలతో ఎన్నుకోబడతారన్నారు.ఎంపిపి అభ్యర్థిగా ఒక్కరే ఉండడంతో ఆమెను ఎన్నిక ప్రక్రియ ముగిశాక అధికారులు ప్రకటించనున్నారు.వెల్దుర్తి మండలంలో 17 మంది ఎంపిటిసిలు ఉండగా వైకాపా ఎంపిటిసిలు 14 మంది ఉన్నారు.తెదేపాకు చెందిన వారు ముగ్గురు ఉన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ బందోబస ్తు చర్యలు చేపట్టారు.

## ఊరూరా బెల్టుషాపులు..!

- విరుపాపురంలో జోరుగా నాటుసారా
- పట్టించుకోని ఎక్సైజ్‌శాఖ అధికారులు

**హాలహర్వి, మార్చి26, ప్రభాతవార్త;** హాలహర్వి మండలంలో అనధికారికంగా మద్యంషాపులు ఊరూరా ఉన్నాయి. సంబంధిత ఎక్సైజ్ జిల్లా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండలంలోని నిట్రవట్టి, విరుపాపురం, బల్లూరు, సిద్ధాపురం గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వాహకులు యథేచ్ఛగా మద్యం విక్రయాలు చేస్తున్నారు. మద్యంప్రియులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ గొడవలు సృష్టిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. నిట్రవట్టి, విరుపాపురం గ్రామాల్లో వీధికో అనాధికార బెల్టుషాపులు ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్యంషాపుల నిర్వాహకులు బెల్టుషాపులకు వాహనాల ద్వారా మద్యం సరఫరా చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అలాగే విరుపాపురం గ్రామంలో బెల్టుషాపులతో పాటు నాటుసారా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం మండలంలోని గూళ్యం గ్రామంలో మద్యం షాపు నిర్వహణకు అనుమతినిచ్చింది. బల్లూరు, సిద్ధాపురం గ్రామాల్లో డబ్బా అంగడిలో బహిరంగంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. గ్రామాల్లో యథేచ్ఛగా మద్యం విక్రయాలు జరుగుతుండడంతో మద్యంప్రియుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్‌శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ధారా సుధీర్



**నందికొట్కూరుటౌన్, మార్చి 26, ప్రభాతవార్త :**
నందికొట్కూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ధారా సుధీర్ బుధవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లింలతో కలిసి ధారా సుధీర్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పట్టణంలోని కెజియన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఎంతో పవిత్రంగా నిర్వహించుకుంటారని, నెల రోజుల పాటు కఠిన నియమాలతో ఉపవాసం ఉంటారన్నారు. ప్రతి ఒక్కరికీ మేలు జరగాలని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్ అహ్మద్, జెడ్పీటీసీ సభ్యుడు పోచా జగదీశ్వరరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి, కౌన్సిలర్ నాయబ్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై.. అవగాహన

- ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరుకోండి




**నంద్యాల, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల జిల్లా వ్యాప్తంగా పోలీసులు అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని స్కూలు, కళాశాలలో ముఖ్యమైన కూడళ్లలో విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు, వాహన డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డుభద్రత నిబంధనలు, ట్రాఫిక్‌రూల్స్ వివిధమార్గాల ద్వారా ప్రజలకు సులువుగా అర్థమయ్యే విధంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. కొంతమంది అత్యుత్సాహంతో, అజాగ్రత్తగా మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు కారణమై గాయాలపాలై ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రస్తుతం జరిగే రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వల్లనే జరుగుతున్నాయి. ఇల్లా ఎస్‌పి ఆదిరాజ్‌రాణాసింగ్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్‌డివిజన్ ఎఎస్‌పి మందజావళి, సూచనలతో నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నంద్యాల పబ్లిక్‌స్కూల్, రామక్రిష్ణ డిగ్రీకళాశాల విద్యార్థినీ విద్యార్థులతో శ్రీనివాససెంటరు వద్ద రోడ్డుభద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీనివాససెంటరు వద్ద ట్రాఫిక్ నిబంధనలపై ప్ల కార్డులు చేతపట్టుకుని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పోలీసు అధికారులు శ్రీనివాససెంటరు వద ్ద విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టుకుని నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి బుగ్గన

**బేతంచెర్ల, మార్చి26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గూటుపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ వెంకటస్వామిని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. గత కొంత కాలంగా వెంకటస్వామి అనారోగ్యానికి గురికావడంతో సమాచారం అందుకున్న మాజీ మంత్రి బుగ్గన గూటుపల్లెకు వెళ్లి ఆయనను పరామర్శించారు. సంబంధిత వైద్యపరీక్షల నివేదికలను పరిశీలించి ధైర్యంగా ఉండాలని ఎలాంటి అవసరమొచ్చినా తన దృష్టికి తీసుకురావాలని భరోసానిచ్చారు. ఆయన తోపాటు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, వైసీపీ నాయకులు సీతారామచంద్రుడు, ఇబ్రహీమ్, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చు

- తప్పకుండా ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం
- టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి



**మంత్రాలయం, మార్చి 26, ప్రభాతవార్త:**
మంత్రాలయం నియోజకవర్గంలోని గ్రామాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నిరభ్యంతరంగా తెలియజేయవచ్చని టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.బుధవారం మాధవరంలోని టిడిపి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు.ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దూరప్రాంతాలైన మండల కేంద్రాలకు వెళ్ళాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకొని సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆయా శాఖల అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

## న్యాయవాదుల్ల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**నందికొట్కూరు, మార్చి 26, ప్రభాతవార్త:**
నందికొట్కూరు పట్టణ న్యాయవాదుల నూతన కార్యవర్గ సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి జె.వెంకట్రాముడు తెలిపారు. కార్యవర్గ సభ్యుల ఎన్నిక కోసం ఈ నెల 24వ తేదీన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్లు స్వీకరించగా అధ్యక్ష పదవికి వడ్ల శరభయ్య, ఉపాధ్యాక్ష పదవికి కొంగర వేంంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పదవికి బి.వెంకటేశ్వర్లు, కోశాధికారి పదవికి బలపాల కుమారస్వామి,సంయుక్త కార్యదర్శిగా బోనా రమేష్ నామినేషన్లు వేశారు. వారికి పోటీగా ఎవరు నామినేషన్లు దాఖలు చేయనందున, ఉపసంహ్మరణ గడువు పూర్తి అయినందు వలన పైన తెలిపిన వారందరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లుగా ఎన్నికల అధికారి ప్రకటించారు. వీరి పదవి కాలం 2026 మార్చి వరకు(సంవత్సరం) ఉంటుందని ఆయన తెలిపారు.

## పని ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఎంతో అవసరం

**కర్నూలు విద్య, మార్చి 26, ప్రభాతవార్తః**



శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పని ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఎంతో సహకరిస్తాయని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకట బసవరావు అభిప్రాయపడ్డారు. ఇటీవలే మరమ్మత్తులు పూర్తిచేసుకున్న రాయలసీమ యూనివర్శిటి ప్రాంగణంలోని టీజీ వెంకటేష్ ఇండోర్ స్టేడియాన్ని ఆచార్య వి వెంకట బసవరావు ప్రారంభించారు. వర్శిటి విద్యార్థులతో పాటు సిబ్బందికి ఉపయుక్తంగా ఉండేటట్టు ఇండోర్ స్టేడియంలోని ఉడెన్ కోర్టులు అధునీకరణకు అవసరమైన చర్యలు చేపట్టిన ప్రముఖ పారిశ్రామికవేత్త రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌కు వీసీ ధన్యవాదాలు తెలిపారు. దాదాపు రూ.10 లక్షలు స్వంత నిధులతో వర్శిటివర్గాల కోసం ఇండోర్ స్టేడియంలో సౌకర్యాల కల్పనకు టీజీ వెంంటేష్ అదించిన సహాయం ఎనలేనిదని ఆచార్య కొనియాడారు. ఈకార్యక్రమంలో వర్శిటి రిజిస్ట్రార్ డా.బి విజయ్ కుమార్ నాయుడు, యూనివర్శిటి ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.శివకిశోర్‌తో పాటు వర్శిటి సిబ్బంది పాల్గొన్నారు.

## గద్దెరాళ్ల మారెమ్మవ్వ సన్నిధిలో పత్తికొండ ఎమ్మెల్యే

- అమ్మవారికి ప్రత్యేక పూజలు

**దేవనకొండ, మార్చి26, ప్రభాతవార్త;** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గద్దెరాళ్ల మారెమ్మవ్వను బుధవారం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ దర్శించుకున్నారు. దర్శనం కోసం వచ్చిన ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్‌కు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం మండలంలోని పి.కోటకొండ గ్రామంలో జరిగిన మారెమ్మ దేవర కార్యక్రమానికి టీడీపీ నాయకుడు మల్లేపల్లి రంగడు ఆహ్వానం మేరకు పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, నాయకులు పందికోన రామానాయుడు, అలారుదిన్నె రామారావు నాయుడు, రాజశేఖర్‌గౌడ్, మల్లికార్జునగౌడ్, రాజగోపాల్‌గౌడ్, నాగరాజుగౌడ్, బిల్లేకల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.